## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 45 ఎడిటర్ :పెనుగొండ సతీష్ బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00





## సాగుచేసుకుంటున్న
# రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె.జానారెడ్డి, నాగార్జున సాగర్‌శాసన సభ్యులు కె.జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డిఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.

2లో



## కృత్రిమ కాళ్ల
# అమరికకు ఆర్థికసాయం

- సీఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

2లో

# నేడు ప్రజాపాలన దినోత్సవం

- పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు,

2లో

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని

2లో

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా
# ట్రాన్స్‌జెండర్లు

- 20 మందికి నియామక పత్రాలు అందచేత




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : హైదరాబాద్ మెట్రోలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదా పు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.

2లో

## కలెక్టర్ ఆదేశాల ప్రకారం 10 లక్షలు తెస్తేనే
# కోర్టు ఆర్డర్ అమలు చేస్తాం

- ఎండిహెచ్‌డబ్ల్యుఎస్ ఆశ్రమంపై సింగరేణి ఎస్టేట్ డిపార్ట్మెంట్ అన్యాయం చేసింది
- అవమానించి, ఎగతాళి చేస్తూ బెదిరింపులకు గురి చేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్
- ఎండిహెచ్‌డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకుడు పోచంపెల్లి రాజయ్య




గోదావరిఖని, సెప్టెంబర్ 16 : (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష పైన మంథని డివిజన్‌కు చెందిన శారీరక వికలాంగుడు,ఎండిహెచ్‌డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకుడు పోచంపెల్లి రాజయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. గడిచిన ఇరువై ఏళ్లుగా అనాథ పిల్లలకు కూడు, గుడ్డ, విద్య, వైద్యం అందిస్తూ సేవా కార్యక్రమం కొనసాగిస్తున్న తమ ఆశ్రమంపై సింగరేణి ఎస్టేట్ డిపార్ట్మెంట్ అన్యాయం జరిపిందని, దానిపై హైకోర్టు తీర్పు వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ఆ ఆదేశాలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.పోచంపెల్లి రాజయ్య వివరాల ప్రకారం 2017లో గోదావరిఖని 27వ డివిజన్ బస్ స్టాండ్ రోడ్డులో ఇంటి నెం.20-1-306/1/%జ% వద్ద ఆశ్రమాన్ని నిర్మించారు. 2022 మే 18న ఉదయం 8 గంటల సమయంలో సింగరేణి ఎస్టేట్ డిపార్ట్మెంట్ వారు వందమంది సిబ్బందితో వచ్చి ఆశ్రమాన్ని బలవంతంగా కూల్చివేసి, తనను, పిల్లలను బయటకు నెట్టివేసి, లోపలున్న వస్తువులను ఎత్తుకుపోయారని తెలిపారు. ఈ ఘటనపై గౌరవ తెలంగాణ హైకోర్టులో కేసు వేయగా 2023 డిసెంబర్ 15న హైకోర్టు ఆర్డర్ నెం.26955 ద్వారా సింగరేణి

2లో

# రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

- తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల సమావేశంలో తుమ్మల





(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ,సెప్టెంబరు16 : రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు

2లో

## ఇంకా 2 లక్షల టన్నుల
# యూరియా ఇవ్వండి

- కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2 లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్ర మంత్రి అను ప్రియపటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో

2లో

# రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

- పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : భారత రాజ్యాంగం పైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో,

2లో

# విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఎసిబి సోదాలు

- 200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు - 2 కోట్ల నగదు పట్టివేత



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు

2లో

# విద్యా రంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, సెప్టెంబర్ 16 : విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు.

# రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ – 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేందప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు- తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసిబి సోదాలు

మొదటిపేజీ తరువాయి

సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ.2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉ న్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

# ఇసుకకు వెళ్లి మానేరు వాగులో ట్రాక్టర్లు వరదలో ఇరుక్కుపోయిన 9 మంది

సుల్తానాబాద్(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గట్టపల్లి మానేరు వాగులో చోటుచేసుకున్న ఘటన స్థానికులను కలవరపరిచింది. భారీ వర్షాల ప్రభావంతో వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నా కూడా కొందరు ఇసుక కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకపోవడం చర్చనీయాంశమైంది. గట్టపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు లేబర్‌తో కలిసి ఐదు ట్రాక్టర్లలో మానేరు వాగుకు చేరుకుని ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ట్రాక్టర్లు, అందులో ఉన్నవారు మధ్యలోనే ఇరుక్కుపోయారు. విషయం తెలుసుకున్న మరో ముగ్గురు స్థానికులు పెద్ద ట్రాక్టర్‌ను తీసుకెళ్లి వారిని రక్షించేందుకు ప్రయత్నించగా, ఆ ట్రాక్టర్ కూడా వాగులో ఇరుక్కుపోయింది. దీంతో మొత్తం తొమ్మిది మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లింది.

# కలెక్టర్ ఆదేశాల ప్రకారం 10 లక్షలు తెస్తేనే కోర్టు ఆర్డర్ అమలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

వాదనలను, తమ వాదనలను విన్న అనంతరం అనాధాశ్రమానికి జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడంతో పాటు గోదావరిఖని పరిధిలోని జనగామ శివారు, సర్వే నెం.706లో 10 గుంటల భూమిని రెండు నెలలలోపు మంజూరు చేయాలని ఆదేశించినట్లు రాజయ్య వివరించారు.అప్పటి కలెక్టర్ ముజ్ ముల్ ఖాన్ హైకోర్టు ఆదేశాలను అమలు చేయమని 2024 జనవరి 8న ఆర్‌డిఒ, రామగుండం తహసీల్దార్‌కు బి2 ఫైల్ నెం.74/2024 సర్క్యులేషన్ ఆర్డర్ జారీ చేశారని రాజయ్య చెప్పారు. అయితే అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కోయ హర్ష తమ విన్నపాలను పట్టించుకోకుండా "హైకోర్టుకే వెళ్లి అడగండి, నాకు సంబంధం లేదు" అంటూ మాట తప్పుతూ వస్తున్నారని వాపోయారు.దీంతో 2024 ఆగస్టు 9న హైకోర్టులో కలెక్టర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ (కాంటెంప్ట్ కేసు 1335 ఆఫ్ 2024) వేశామని, ఆ నోటీసు అందిన అనంతరం కలెక్టర్ తనను ఆఫీసుకి పిలిపించి "నీవు వికలాంగుడివి, నా మీద కాంటెంప్ట్ వేస్తావా? నీకు ఒక కాలు లేదు, ఏం చేస్తావో చూద్దాం" అంటూ అవమానకరంగా మాట్లాడారని రాజయ్య ఆరోపించారు. పిల్లల కోసం ఆశ్రమాన్ని కొనసాగిస్తున్నానని వేడుకున్నప్పటికీ కలెక్టర్ తాను చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని, అప్పుడు మాత్రమే హైకోర్టు ఆర్డర్ అమలు చేస్తానని చెప్పినట్లు తెలిపారు.రాజయ్య మరింతగా వివరిస్తూ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి (%ణబొ%) తనతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ..కలెక్టర్ ఆదేశం ప్రకారం 10 లక్షలు తెస్తేనే కోర్టు ఆర్డర్ అమలు చేస్తాం అని స్పష్టంగా చెప్పారని ఆరోపించారు. అనాధ పిల్లల కోసం నడిపే ఆశ్రమానికి ఈ విధంగా అవినీతి డిమాండ్ చేయడం బాధాకరమని తెలిపారు.ఇకపోతే 2025 జూన్ 25న మరల హైకోర్టులో రిట్ పిటిషన్ వేసిన తర్వాత 2025 జూన్ 27న హైకోర్టు రిట్ ఆర్డర్ నెం.18104 ద్వారా కలెక్టర్, డిడబ్ల్యూఓ, డిసిపియోలకు తక్షణమే ఎంక్వైరీ చేసి, పిల్లలను ఆశ్రమంలోనే ఉంచి ఆన్లైన్ లైసెన్స్ మంజూరు చేయాలని ఆదేశించినా, ఇప్పటికీ కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.తన వికలాంగత్వాన్ని, ఆశ్రమంలోని ఎస్‌సి, ఎస్‌టి పిల్లలను ప్రస్తావిస్తూ కలెక్టర్ ఎగతాళి చేస్తూ బెదిరించారని, ఆశ్రమాన్ని మూసివేయిస్తానని బెదిరింపులు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కోయ హర్ష, డిడబ్ల్యూఓ, డిసిపియోపై రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానని రాజయ్య పేర్కొన్నారు.అనాధ పిల్లల సంక్షేమం కోసం హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు బయటపడటం జిల్లాలో పెద్ద చర్చనీయాంశమైంది

# నేడు ప్రజాపాలన దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహా తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# ఇంకా 2 లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతు లను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి.1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిం చేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం. కొత్తగూడెం విమా నాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉ క్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మల్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.



# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటిపేజీ తరువాయి

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉ పయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# నేడు ప్రధాని మోడీ జన్మదినం

మొదటిపేజీ తరువాయి

యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు రెండువారాల సేవాపక్వాడ కార్య క్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహిం చనుంది.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు



మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్ జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియ మించారని పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు.

# రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

మొదటిపేజీ తరువాయి

ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉ గ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# రామగుండం నగరపాలక సంస్థలో టెండర్లలో అవకతవకలు...

## - మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నగరపాలక సంస్థలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్‌కు సంబంధించి ఏడు ప్యాకేజీల టెండర్లను అధికార పార్టీ నేతల అండదండలతో కాంట్రాక్టర్లు కుమ్మక్కై దక్కించుకున్నారని కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర ఆరోపణలు చేశారు. సుమారు రూ. 1313.70 కోట్ల నిధుల విషయంలో కాంట్రాక్టర్ల ముఠా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి స్థానిక మున్సిపల్ ముఖ్య అధికారి, అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారని పేర్కొన్నారు. అతి తక్కువ శాతంలోనే టెండర్లు కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. ఆర్‌సీసీ పైపులు ఉపయోగించాల్సిన చోట మట్టి పైపులు అమర్చేలా మార్పులు చేసి కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చారని విమర్శించారు. ఈ అంశంపై వివరణ కోరగా నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిర్లక్ష్య సమాధానాలు ఇస్తూ రాజకీయ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో ఇలాంటి టెండర్ల ద్వారా ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చేదని కానీ ఈసారి కేవలం ఒక శాతం పర్సంటేజ్‌తోనే టెండర్లు కాంట్రాక్టర్లకు దక్కించుకోవడం అవినీతికి నిదర్శనమని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతల అండదండలతో కాంట్రాక్టర్లకు లాభదాయకంగా వ్యవహారం సాగుతుందని, ఎవరైనా ఎదిరిస్తే బెదిరింపులు ఎదురవుతున్నాయని సుమలత రాజు ఆరోపించారు. కోటిన్నర రూపాయలు ఎవరెవరి జేబుల్లోకి చేరాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అవినీతి నేతల చేతుల్లో అధికారులు జెలగలుగా మారారని ఆమె మండిపడ్డారు. ఈ అవకతవకలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుమలత రాజు డిమాండ్ చేశారు. సిడిఎమ్ఎస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు చెల్లించని బిల్లుల కోసం, మెయింటెనెన్స్ వర్కర్ల జీతాల కోసం, అత్యవసర పరిస్థితుల్లో డీడీ రూపంలో నిల్వ ఉంచాలని నిధులు కేటాయించినప్పటికీ, ప్రస్తుత అధికారులు వాటిని పట్టించుకోకుండా కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పేరిట అవినీతి బాటలో నడుస్తున్నారని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపించారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడి అరెస్టు




గోదావరిఖని(ఆకాంక్ష) : గోదావరిఖని పట్టణంలో వరుస దొంగతనాలతో స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న డిగ్రీ విద్యార్థి కవ్వంపల్లి అరుణ్‌కుమార్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ విషయం గురించి పెద్దపల్లి జిల్లా డీసీపీ కరుణాకర్ మీడియాకు వివరాలు తెలియజేశారు. డీసీపీ వెల్లడించిన వివరాల ప్రకారం%ొ% స్థానికంగా డిగ్రీ చదువుతున్న అరుణ్‌కుమార్ వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి ఖర్చుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ముఖ్యంగా తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకుని రాత్రి వేళల్లో చోరీలకు దిగేవాడు. ఇటీవల పట్టణంలో జరిగిన మూడు దొంగతనాల కేసుల్లో ఈయనే నిందితుడని పోలీసులు గుర్తించారు. అరెస్టు సమయంలో నిందితుడి వద్ద నుంచి 23.6 గ్రాముల బంగారం, 45 తులాల వెండి ఆభరణాలు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేసి, అరుణ్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ వివరించారు.

# బీఆర్ఎస్ కబ్జాకు ట్రబుల్ షూటర్ నయ స్కెచ్

## - సామా రామమోహన్ రెడ్డి ఆరోపణలు




హైదరాబాద్(ఆకాంక్ష) : బీఆర్ఎస్ పార్టీని కబ్జా చేసేందుకు ట్రబుల్ షూటర్ హరీష్ రావు కుట్ర పన్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామమోహన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్‌ను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో జోనల్ ఆఫీసుకు పంపించే ప్రయత్నం హరీష్ రావు స్కెచ్‌లో భాగమని ఆరోపించారు. ఈడి కేసులో హిరోయిన్ కేటీఆర్‌పై ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కేటీఆర్‌ను జైలుకు పంపే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. జోనల్ ఆఫీసు కర్ణాటకలో ఉన్నందున కేంద్ర ఏజెన్సీలతో కలిసి ఈ యత్నం జరుగుతోందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబంలో ఇప్పటికే ఒకరు బయటకు వెళ్లిపోయారని, ఇప్పుడు బిఆర్ఎస్ బిగ్ వికెట్ అయిన కేటీఆర్‌ను అవుట్ చేయాలన్నది హరీష్ రావు వ్యూహమని రామమోహన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాకౌట్ మ్యాచ్‌లో జరుగుతున్న ఇంట్రెస్టింగ్ పోరులో టర్నింగ్ పాయింట్ కేటీఆర్ ఇష్యు అవుతుందని చెప్పారు. బీజేపీ తాడు పట్టుకుని హరీష్ రావు కేటీఆర్‌ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ పరిణామాలతో బిఆర్ఎస్ పార్టీ ఇకపై తెలంగాణలో నిలబడే పరిస్థితి కనిపించడం లేదని రామమోహన్ రెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు.

# తేమతో కూడిన గాలులతో క్లౌడ్ బరస్ట్

## - హిమాచల్,ఉత్తరాఖండ్‌లపై వాతావరణ శాఖ అంచనా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 : హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో తాజాగా కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. అయితే, ఈ అనూహ్య వర్షాలకు గాలుల విధ్వంసమే కారణమని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. పొడి పశ్చిమ గాలులు, తేమతో కూడిన తూర్పు గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయన్నారు.

# కూల్చివేతలు అభివృద్ధి కాదు...అరాచకం మాత్రమే...

## - ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వం

## - న్యూ ఇండియా పార్టీ నాయకులు వేముల అశోక్



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం కార్పొరేషన్ పరిధిలో, ముఖ్యంగా గోదావరిఖని పట్టణంలో జరుగుతున్న కూల్చివేతలపై అశోక వేముల తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మంగళవారం మార్కండేయ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 20 నెలలుగా అధికారులు, పాలకులు "అభివృద్ధి" పేరుతో కొనసాగిస్తున్న చర్యలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. "ఒక ఇల్లు కట్టుకోవాలంటే జీవితాంతం కష్టపడాల్సి వస్తుంది. అలాంటి ఇళ్లను ఒక్కసారిగా కూల్చేయడం ఎంతవరకు న్యాయం?" అని ఆయన ప్రశ్నించారు. గోదావరిఖని పట్టణం నిజానికి మెయిన్ వ్యాపార కూడలి కాదని, సాధారణ వాడలాంటి చిన్న పట్టణమేనని ఆయన పేర్కొన్నారు. కానీ ఇప్పటి పాలకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఎప్పుడూ ముందుకు రాలేదని విమర్శించారు. "కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు గోదావరిఖనికి జిల్లా కేంద్రం ఇవ్వడానికి ప్రయత్నం చేయలేదు. రెవెన్యూ డివిజన్, రైల్వే స్టేషన్, మెడికల్ కాలేజీ, స్టడీ సర్కిల్, సెంట్రల్ లైబ్రరీ, రిజిస్ట్రేషన్ ఆఫీస్, ట్రెజరీ కార్యాలయం %-% వీటిలో ఏదైనా సాధించడానికి ఎవ్వరూ కృషి చేయలేదు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా మహానగరంగా మార్చేస్తామని కూల్చివేతలకు పాల్పడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. ఇకపోతే, ఈ కూల్చివేతలు చట్టబద్ధమైనవికావని, ప్రభుత్వం ఇచ్చిన రిజిస్ట్రేషన్లు, పర్మిషన్లు ఉన్నా పట్టించుకోవడం లేదని అన్నారు. "అక్రమమైతే అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. కానీ ప్రజల ఇళ్లను మాత్రమే కూల్చుతున్నారు. నష్టపోయిన వారికి ఎలాంటి నష్టపరిహారం, పునరావాసం కల్పించడం లేదు" అని విమర్శించారు. నిజమైన అభివృద్ధి కోసం గోదావరిఖని చుట్టూ రింగ్ రోడ్ అవసరమని అశోక వేముల సూచించారు. "హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇక్కడ కూడా రింగ్ రోడ్ వేస్తే, కొత్త భూములు అందుబాటులోకి వస్తాయి, ప్రజలు ఇక్కడే ఇన్వెస్ట్ చేస్తారు, వ్యాపారాలు విస్తరిస్తాయి'' అని వివరించారు. కానీ ప్రస్తుత పాలకులు ఇన్వెస్టర్లను తన్ని తరిమేస్తూ, ప్రజల జీవనోపాధిని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, షాపింగ్ మాల్స్ నిర్మాణం పేరుతో వ్యాపారులను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. "మీరు కూల్చిన స్థలాల్లో నిర్మిస్తున్న మాల్స్‌లో షాపులు ప్రజలకు నామమాత్రపు కిరాయికి ఇస్తారా? లేక వేలు, లక్షలు వసూలు చేస్తారా? మీ పాలసీ ఏమిటో స్పష్టంగా చెప్పండి" అని సవాల్ విసిరారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వం. ప్రజల గొంతుక వినకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించకూడదు. మీడియా మిత్రులు ఈ అన్యాయాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలి" అని అశోక వేముల పత్రికా మిత్రులను కోరారు.

# భార్యను దారుణంగా హత్య చేసిన భర్త అరెస్టు




గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను దారుణంగా హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్టు చేసినట్లు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ వెల్లడించారు. ఈ మేరకు గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. డీసీపీ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం, రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన కృపాకర్, గోదావరిఖని వకీల్ పల్లి ఫ్లాట్లలో నివాసం ఉంటున్నాడు. సుమారు 13 ఏళ్ల క్రితం అతడు పూసాల రమాదేవి అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులిద్దరికీ కొంతకాలం సజావుగానే గడిచినా, గత ఏడాది నుంచి చిన్నచిన్న విషయాలపై వాగ్వాదాలు జరుగుతూ వచ్చాయి. కుటుంబ కలహాలు ముదిరి పరస్పరం విభేదాలు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 14న మధ్యాహ్నం రమాదేవి తన భర్త కృపాకర్ ఇంటికి వెళ్లింది. ఇరువురి మధ్య మళ్లీ ఘర్షణ తలెత్తడంతో ఆవేశానికి లోనైన కృపాకర్, ఇంట్లో ఉన్న కత్తిని తీసుకుని విచక్షణారహితంగా భార్యపై దాడి చేశాడు. ఈ దాడిలో రమాదేవి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీస్ సంఘటనా స్థలానికి చేరుకుని కృపాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, సంఘటన సమయంలో వాడిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసులో అత్తమామలు కూడా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, వారు ప్రస్తుతం పరారీలో ఉన్నారని డీసీపీ కరుణాకర్ వెల్లడించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెతుకుతున్నామని తెలిపారు. ఈ సంఘటనతో గోదావరిఖని పరిసర ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికులు రమాదేవి మరణాన్ని శోకసంద్రంలో మునిగిపోయి ఖండిస్తున్నారు. కుటుంబ సమస్యలు ఎంత ముదిరినా ప్రాణాలు తీయడం దారుణమని, ఈ తరహా సంఘటనలు మళ్లీ జరగకూడదని వారు ఆకాంక్షించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించనున్నట్లు డీసీపీ స్పష్టం చేశారు.

## నాలాలో కొట్టుకుపోయిన

# ముగ్గురి లభ్యం కాని ఆచూకీ

## - సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు



హైదరాబాద్(ఆకాంక్ష) : సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాకపోవడంతో.. మున్సిపల్ మంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నట్టు అని కేటీఆర్ నిలదీశారు. మీ కాంగ్రెస్ సర్కారు ఘోర తప్పిదం వల్ల ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి మరణించిన ఆరుగురి మృతదేహాలను బయటకు తీయలేక చేతులెత్తేశావు. చివరికి హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి పార్థివదేహాలను మూడురోజులైనా గుర్తించలేవా..? ఇంతకన్నా అసమర్థతత, చేతకానితనం, పరిపాలనా వైఫల్యం ఇంకోటి ఉంటదా..?? కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత, మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా ? అని కేటీఆర్ ప్రశ్నించారు. చిన్న పాటి వర్షానికే పొంగిపొర్లుతున్న నాలాలు, చివరికి ప్రజల ప్రాణాలు హరిస్తుంటే మున్సిపల్ మంత్రిగా కూడా ఉండి ఏం చేస్తున్నట్టు ? విపత్కర పరిస్థితుల్లో ప్రజల కష్టాలు తీర్చేందుకు ఏర్పాటుచేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను కూడా నిర్వీర్యం చేయడం వల్లే ఈ దుస్థితి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఆరుగురిని సజీవ సమాధి చేసి ఇప్పటికే మహాపాపం మూటగట్టుకున్నారు.. నాలాల్లో బలిచేసిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు

## - స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై అధికారులతో సమావేశం

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి(ఆకాంక్ష) : మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యహాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన






మంథని(ఆకాంక్ష) : మంథని మున్సిపాలిటీ లోని ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మంగళవారం మంథని పటేల్ ఐ కేర్ హాస్పిటల్, కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, సీబీపీ, కంటి పరీక్షలు చేసి, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 400 మంది జనం ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నట్లు అదిత్య హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్



ఓదెల. పెద్దపల్లి (ఆకాంక్ష) : మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన అక్షరం పత్రిక రిపోర్టర్ పణి సుదర్శన్ ముదిరాజును గూడెం గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పిట్టల ఎల్లయ్య పల్లె మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా ముదిరాజ్ ముద్దుబిడ్డ ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు చాలా గర్వంగా ఉందని అంచలంచలుగా ఎదిగి ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల ఎల్లయ్యపల్లి మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని కొమిర గ్రామానికి చెందిన పణి సుదర్శన్ ముదిరాజు అక్షరం రిపోర్టర్ ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని దానికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు అదేవిధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తారన్నారు. జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు.పని సుదర్శన్ ముదిరాజ్ అక్షరం దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్,పిట్టలఎల్లయ్య పల్లె మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్,చిట్ల రాము ముదిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి చేతులమీదుగా దివ్యదృష్టి ఆవిష్కరణ



కరీంనగర్ , సెప్టెంబర్ 16 : కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల. సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పాడడంఅభినందనీయమని, భాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలను ఆలపించడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. జిల్లాకలెక్టర్ పమేలా సత్పతివిద్యారంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమన్నారు. వీడియో ఆల్బమ్‌కు దర్శకత్వం వహించిన నంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె.బి.శర్మ, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్‌లను అభినందించారు.

# కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

## హామీ ఇచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి



చెన్నూర్(ఆకాంక్ష) : చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అఖండ కృషి చేస్తామని, కార్యకర్తల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యం అని రాష్ట్ర మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోటపల్లి మండలానికి చెందిన గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంత్రి మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిని కార్యకర్తలు మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్తల ఆవేదనలను శ్రద్ధగా విన్న మంత్రి వివేక్ వెంకటస్వామి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో శక్తివంతమైన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం వేగవంతం చేస్తుందని తెలిపారు. కార్యకర్తలతో సమన్వయం, గ్రామస్థాయి సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమ నాయకుడి మెప్పు కోసం ఇలా దాడులకు దిగడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం

## - ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్తారు...




మంథని (ఆకాంక్ష) : తమ నాయకుడి మేప్పు పొందడానికి దాడులకు దిగిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట మధూకర్ నివాసం ముందు కూర్చొని పుట్ట మధూకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న క్రమంలో పుట్ట శైలజ, బీఆర్ఎస్ నాయకులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్లు ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయన్నారు. ఏసీపీ, సీఐలు దగ్గరుండి మరీ మా ఇంటిపై దాడి చేయించారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి 24 గంటలు కూడా గడువకముందే ఇలాంటి ఘటనకు కాంగ్రెస్ నాయకులు తెరలేపడం అరాచకమన్నారు. దాడులతోనే, కేసులతో పుట్ట మధూకర్, పుట్ట శైలజలను కాంగ్రెస్ నాయకులు ఆపలేరు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పేరు పెద్దగా చెప్పుకునే కాంగ్రెస్ ఎమ్మెల్యే మహానీయుల విగ్రహాలను ఆవిష్కరించడం పక్కన పెడితే కనీసం ఉన్న విగ్రహాలను ఏనాడైనా ముట్టుకున్నాడా..? అని ప్రశ్నించారు. దాడులకు దిగడం కాదు దమ్ముంటే మేము పెట్టిన పీవీ, చాకలి ఐలమ్మ, జగ్జీవన్ రాం, గుండా నాగరాజు విగ్రహాలకు పూల దండలు ఎమ్మెల్యేతో వేయించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన 420 హామీల అమలుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలే తప్పా మహానీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తే దాడులు దిగడం సరైంది కాదన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. రైతులు ఒక వైపు యూరియా కోసం అల్లాడుతుంటే వారి కష్టాలు తీర్చాల్సిన అధికార పార్టీ నాయకులు వాటిని పక్కన పెట్టి కేవలం తమ నాయకుడి మెప్పు కోసం ఇలా దాడులకు దిగడం వారి విజ్ఞతకే వదిలి పెడుతున్నామన్నారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో మంథనిలో అనేక మంది మహానీయుల విగ్రహాలను ఆవిష్కరించారని గుర్తు చేశారు.

# బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన చింతకింది సురేష్



భూపాలపల్లి మొగుళ్లపల్లి (ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 16: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతనంగా నియమితులైన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుందే గణేష్ ను బిజెపి ఐటి మరియు సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్ రంగారెడ్డి డిస్టిక్ రెడ్డిపాలెం స్వగృహంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో %ఎయఎవ% ను బలోపేతం చేయాలని సూచించారు. “సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్” సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్లి, శ్రేయస్సు కోసం మీరు చేసే కృషి తెలంగాణలో పార్టీ విస్తరణకు మరింత బలాన్నిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విషయాలు మభ్యపెట్టి విద్యార్థులను మోసం చేసిన ఈ ప్రభుత్వంన్నీ గద్దెదించే వరకు బీజేవైఎం పోరాటం ఆగకూడదని చెప్పడం జరిగిందని బిజెపి ఐటి మరియు సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్ తెలిపారు.

# ‘టెట్’ పై ఇన్ సర్వీస్ టీచర్లకు రక్షణ కల్పించాలి

## - విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 సవరించాలి

## - టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్



జనగామ జిల్లా /పాలకుర్తి సెప్టెంబర్ ,16 (ఆకాంక్ష న్యూస్) : సుప్రీంకోర్టు ఈ నెల 1వ తేదీన ఐదేళ్ల పైబడి సర్వీసు ఉన్న టీచర్లందరూ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ‘టెట్’ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ ఇచ్చిన తీర్పు నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి. విద్యాహక్కు చట్టం సెక్షన్ 23ను సవరించాలి. అదేవిధంగా టెట్ సిలబస్, అర్హత ప్రమాణాలను శాస్త్రీయంగా ఎన్సిటిఈ సవరించాలి. ఉపాధ్యాయులు అప్డేట్ కావడానికి తాము వ్యతిరేకం కాదు, అయితే 2010 ఆగస్టు 23 కంటే ముందు నియామకమైన టీచర్లకు టేట్ మినహాయింపు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. 15 ఏళ్ల తర్వాత హఠాత్తుగా రెండేళ్లలో పరీక్ష పాస్ కావాలంటే సీనియర్ టీచర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ కారణంగా ఏర్పడే సంక్షోభాన్ని నివారించడానికి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలి. ఈ రెండేళ్ల కాలంలో వీలైనంత ఎక్కువసార్లు టెట్ నిర్వహించి అవసరమైన ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణులవుటకు అవకాశం కల్పించాలి.



# పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్

భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 16. మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం, మొగుళ్లపల్లి, కొరికిశాల గ్రామంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను, ఎంఈఓ కార్యాలయమును జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్, ఎం డి ఎం రికార్డులను పరిశీలించి పల సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యుడైస్ లో నమోదయి ఉండాలన్నారు. రిజిస్టర్ లో ఉన్న ప్రతి విద్యార్థినీ ఎఫ్ ఆర్ ఎస్ మొబైల్ ఆప్ ద్వారా విధిగా అటెండెన్స్ నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తరగతి గది బోధనలో ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి అమలును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, భోజన తయారీలో పలు జాగ్రత్తలు తీసుకుంటూ, నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు.ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డి నేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి, డి సి ఈ బి అసిస్టెంట్ సెక్రటరీ కిషన్ రెడ్డి ఉన్నారు.

# అంగప్రదక్షిణం బుకింగ్‌లో మార్పులు

## - లక్కీడిప్ విధానం తీసుకొచ్చిన టిటిడి

తిరుమల,సెప్టెంబర్16 : అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టిటిడి మార్పులు చేపట్టింది. లక్కీడిప్ ద్వారాఎన్నికైన వారిక మాత్రమే టోకెన్లు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ స్థానంలో.. లక్కీ డిప్ విధానాన్ని అమలు చేయనున్నారు. టోకెన్లు 3 నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ సిస్టమ్ ద్వారా విడుదలవుతాయి. డిసెంబరు నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబరు 18 నుంచి 20వ తేదీ వరకు లక్కీడిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# పాఠశాలకు మైక్ సెట్ ను అందజేసిన పదోన్నతిపై వెళ్లిన టీచర్లు



జనగాం జిల్లా :- లింగాల గణపురం మండలం సెప్టెంబర్ 16 (ఆకాంక్ష న్యూస్) : లింగాల ఘణపురం మండలం,కళ్ళెం ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పదోన్నతులలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు జి.మంజుల,ఉపాధ్యాయుడు మాచర్ల ప్రభాకర్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు 7 సంవత్సరాల పాటు విశేష సేవలందించి,విద్యార్థుల,తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొన్న ఉపాధ్యాయురాలు మంజుల,ఉపాధ్యాయుడు మాచర్ల ప్రభాకర్ పాఠశాల నుండి బదిలీ కావడం తీరని లోటని విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పడాల విష్ణుమూర్తి,లింగాల ఘణపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిల్ల విద్యారాణి,మాజీ ప్రధానోపాధ్యాయులు మారోజు మల్లికార్జున్ లు పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యాం మోహన్ రాజు,బాల కరుణ,లక్కాకుల రాజు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు సుమారు పదివేల విలువ గల మైక్ సెట్ ను పాఠశాలకు బహుకరించారు.

# గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేసిన - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గార్లు



జనగామ జిల్లా/ పాలకుర్తి సెప్టెంబర్, 16(ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు & స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, సమానత్వం ఈనాటి సమాజానికి అత్యంత అవసరం. కొత్త తరానికి ఆయన ఆలోచనలు, జీవన విధానాన్ని పరిచయం చేయడం ఎంతో గొప్ప కార్యక్రమం. అక్టోబర్‌లో జరగబోయే ఈ జాతీయ సదస్సు విజయవంతం కావడానికి అందరం కలిసి కృషి చేయాలి అని పేర్కొన్నారు. అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ద్వారా ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ శాంతి, గాంధేయం చేరుతుంది. ఇలాంటి కార్యక్రమాలు గాంధీజీ ఆత్మను సజీవంగా ఉంచుతాయి అని అభిప్రాయపడ్డారు. ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# చైల్డ్ లైన్1098” ఆధ్వర్యంలో బాలలహక్కులు చట్టాలపై అవగాహన ర్యాలీ




జనగాం, నర్మెట (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 16 : నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ గ్రామంలో చైల్డ్ హెల్ప్ లైన్1098 కేసు వర్కర్ లింగాల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు,చట్టాలుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టడం జరిగింది. అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు,పాల్గొనే హక్కు మనుగడ మరియుఅభివృద్ధి చెందే హక్కు, విద్యా హక్కు గుర్తింపు మరియు వ్యక్తీకరణ హక్కు,వివరిస్తూ బాధ్యతలు గురించి వివరించారు.హక్కులను భంగం కల్గినప్పుడు బాలలకున్న చట్టాల ద్వారా రక్షణపొందాలనిచెప్పారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు బాలకార్మికులు,బడి మానేసినపిల్లలు, బాలలపై లైంగిక వేదింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరిస్తూ వాటికి సంబంధించిన చట్టాలను పిల్లలకు వివరించడం జరిగింది. అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే “చైల్డ్ హెల్ప్ లైన్ 1098”కు కాల్ చేసి సమాచారం అందియాల్సిందిగా అవగాహన కల్పించము అని తెలిపారు. ఈకార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది,



# మూడు మండలాల్లో 19న ఎస్ జి ఎఫ్ క్రీడలు

## - మండల విద్యాశాఖ అధికారి. లింగాల కుమారస్వామి

భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి (ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 16: మొగుళ్లపల్లి జోనల్ ఎస్ జి ఎఫ్ క్రీడలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగలపల్లి లో ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ మొగుళ్లపల్లి జోనల్ చైర్మన్ మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి తెలిపారు ఈ సందర్భంగా జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ ఈనెల 19న చిట్యాల టేకుమట్ల మొగుళ్లపల్లి మూడు మండలాలను కలిపి మొగుళ్ళపల్లి జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ ఖో ఖో వాలీబాల్ క్రీడలలో 450 మంది క్రీడాకారులు ఈ జోనల్ స్థాయి క్రీడోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలోపాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి.వెంకన్న, చిట్యాల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సూదం సాంబమూర్తి టేకుమట్ల మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పృధ్వీరాజు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు టి స్వరూపారాణి బండి ప్రసాద్, సందీప్ రెడ్డి, గాజర్ల శ్రీనివాస్ ,మహేష్ , సుమలత,కార్తీక్ సంతోష్ ,అజయ్ , తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం

ములుగు జిల్లా,మల్లూరు దేవస్థానం,సెప్టెంబర్ 16(ఆకాంక్ష న్యూస్): మల్లూరు నందు ఈరోజు (మంగళవారం )దేవస్థానం లో పాంచరాత్ర ఆగమము ప్రకారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కార్యనిర్వాహ ణాధికారి ఆర్.మహేష్ గారి ఆధ్వర్యంలో దేవస్థానం లోని ఉపలయం శ్రీ వేణుగోపాలస్వామి స్వామి వారికి అర్చకులు అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మల్లూరు గ్రామ యాదవులు ఉట్టి కోట్టె కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్ గారు మరియు గ్రామస్థులు యాదవులు భక్తులు అలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ గా గైని రవీందర్ నియామకం

హన్మకొండ (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 16 : బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సదస్సు సందర్భంగా గైని రవీందర్ గారిని ఉమ్మడి వరంగల్ జిల్లా కో- ఆర్డినేటర్ గా చైర్మన్ అయిన శ్రీ టీ చిరంజీవులు గారు నియామకం చేయడమైనది. ఈ సందర్భంగా గైని రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత సమయంలో సంగటితమైన బీసీలు బీసీల కోసం సమర్ధవంతంగా, సరైన అవగాహనతో నికార్సయిన వాదన పటిమతో ఉద్యమాన్ని నడుపుతున్న కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ కె వీరస్వామి గారికి ధన్యవాదములు తెలియ చేసారు. అలాగే బీసీ మేధావుల వేదిక ఆశయాల కనుగుణంగా పనిచేస్తూ చిరంజీవులు నాయకత్వంలో బీసీ లకు చెందిన అన్ని రకాల హక్కుల కోసం పూర్తిగా నిబద్ధత కలిగిన కార్యకర్తగా నా వంతు కృషి చేస్తానని కాకతీయ యూనివర్సిటీ లో బీసీ లను ఐక్యం చేయడంలో తనవంతు పాత్రను నిర్వర్తిస్తానని రాజ్యాధికారం సాధించడం కోసం అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తానని పేర్కొన్నారు..

# కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు ప్రాజెక్టులకు ఆమోదం



- మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రూ.77 కోట్లు మంజూరు చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ
- నెరవేరనున్న గన్నేరువరం వాసుల చిరకాల వాంఛ
- వేములవాడ-సిరికొండ రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్ల మంజూరు
- కాళ్లరిగేలా తిరిగి అలసిన ఆ ప్రాంత ప్రజలకు తీపి కబురు
- ఆర్నకొండ-మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.50 కోట్ల మంజూరు
- ఫలించిన 15 గ్రామాల పోరాటం....
- బండి సంజయ్‌కు ధన్యవాదాలు చెబుతున్న ఆయా ప్రాంతాల ప్రజలు
- కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటానంటున్న కేంద్ర మంత్రి
- మరిన్ని రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను సైతం కేంద్రానికి పంపినట్లు వెల్లడి
- రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరిన బండి సంజయ్

కరీంనగర్, సెప్టెంబర్ 16 : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గన్నేరువరం-కొత్తపల్లి, వేములవాడ-సిరికొండ, ఆర్నకొండ-మల్యాల ప్రాంతాల మధ్యనున్న ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఊహించని తీపి కబురు తీసుకొచ్చారు. గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ అయిన మానేరు నదిపై హైలెవెల్ వంతెనను నిర్మించేందుకు కేంద్రాన్ని ఒప్పించి రూ.77 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. అట్లాగే చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ విస్తరణ పనుల కోసం రూ.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతోపాటు వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.23 కోట్ల నిధులకు ఆమోద ముద్ర వేయించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 412.36 కి.మీల మేరకు 34 ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రూ.868 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆ నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధి(సీఆర్ఐఎఫ్ కింద తెలంగాణకు మంజూరైన మొత్తం రూ.868 కోట్ల నిధుల్లో ఏకంగా రూ.150 కోట్లు ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే కేటాయించడం విశేషం. ఆ వివరాల్లోకి వెళితే... మానేరు నదిపై హైలెవల్ వంతెనను నిర్మించాలనేది గన్నేరువాసుల చిరకాల వాంఛ. దీనికోసం గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా పోరాడుతూనే ఉన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో బండి సంజయ్ కుమార్ వారి ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కేంద్రంలో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి, ఇల్లంతకుంట, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది. ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది. వీరంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.

చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కి.మీల మేరకు రోడ్డు ఏమాత్రం బాగోలేదు. సింగిల్ రోడ్డు కావడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరుతూ స్థానిక ప్రజలు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. అనేక రూపాల్లో వినతులు, నిరసనలు, ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతోపాటు నియోజకవర్గ బీజేపీ నాయకులు పలుమార్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి ఈ విషయాన్ని ప్రస్తావించారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించారు. కేంద్ర మంత్రి గడ్కరీ, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనుల అవసరాన్ని నొక్కి చెప్పారు. సానుకూలంగా స్పందించిన కేంద్రం తాజాగా ఆర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు సీఆర్ఐఎఫ్ పథకంలో భాగంగా రూ.50 కోట్లు మంజూరు చేసింది. చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపుగా 15 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు విస్తరణవల్ల ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వాస్తవానికి ఈ గ్రామాల ప్రజలు కూడా అసలు ఈ రోడ్డు బాగుపడుతదని కూడా అనుకోలేదు. ఊహించని కల నెరవేరడంతో ఆ ప్రాంత ప్రజల సంతోషానికి అవధుల్లేవు. ముఖ్యంగా అర్నకొండ, రాగంపేట, కుర్మపల్లి, తిర్మల పూర్, బూరుగుపల్లి, ర్యాలపల్లి, తాటిపల్లి, ముత్యంపేట, మల్యాల %ఇ% రోడ్డు వరకు ప్రజలంతా ఇక తమ రవాణా కష్టాలు తీరిపోతాయని, వ్యాపార, వాణిజ్య, విద్యా అవకాశాలు పెరుగుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత సాధించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.

వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 76 కి.మీల ప్రయాణం. ఇందులో ఇందులో వేములవాడ నుండి దాదాపు 18.2 కి.మీల మేరకు రోడ్డును నిర్మించాలనేది ఈ ప్రాంత ప్రజల 20 ఏళ్ల కల. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల నుండి ఈ డిమాండ్ వస్తూనే ఉంది. వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి అలసిపోయారు. అధికారుల, ప్రజా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయారు. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా బండి సంజయ్ కుమార్ వేములవాడ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో స్థానిక ప్రజలను వెంటబెట్టుకుని బీజేపీ నాయకులు ఆయనను కలిసి ఈ రోడ్డు గురించి ప్రస్తావించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తప్పనిసరిగా రోడ్డును విస్తరిస్తామని అప్పట్లో సంజయ్ హామీ ఇచ్చారు. కానీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రజలు ఆశలు వదులుకున్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గంలోని రోడ్ల విస్తరణ, నిర్మాణ పనులకు సంబంధించి అనేక ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారు. అందులో వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఇటీవల కేంద్ర మంత్రి గడ్కరీ కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిధులు మంజూరు చేయాలని కోరారు. సానకూలంగా స్పందించిన గడ్కరీ రూ.23 కోట్ల నిధులను మంజూరు చేయడం గమనార్హం. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే కరీంనగర్ నుంచి నిజామాబాదు జిల్లాకు వెళ్లేందుకు దగ్గరి మార్గం కానుంది. సిరిసిల్ల జిల్లా నుంచి నిజామాబాదు మరొక రాచ మార్గం కాబోతోంది. వేములవాడ, హన్మాజీపేట, యెన్గల్,(చందుర్తి),బండపల్లి(చందుర్తి), బావు సాయిపేట(కొనరావుపేట్), వట్టిమల్ల(కొనరావు పెట్),మర్రిమడ్ల(కొనరావుపేట), చీమన్ పల్లి(నిజా%శీ% బాద్), సిరికొండ(నిజామాబాద్) వరకు వెళ్లే అవకాశముంది. ఈ రోడ్డు వల్ల వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చిన వారంతా నిజామాబాద్ జిల్లాకు కూడా వెళ్ళే అవకాశము ఉంటుంది. ఆశలు వదులుకున్న రోడ్డుకు ఆమోదం తెలిపి తీపి కబురు అందించడంతో ఈ ప్రాంత వాసులంతా ఆనందం అంతా ఇంతా కాదు. బండి సంజయ్ కు రుణపడి ఉంటామని పేర్కొంటూ మీడియా, సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు చెబుతుండటం గమనార్హం.

శక్తివంచన లేకుండా పనిచేస్తున్నా.....కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటా : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

గన్నేరువరం-కొత్తపల్లి వరకు మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణంతోపాటు, వేములవాడ-సిరికొండ, ఆర్నకొండ-మల్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ, ఆ శాఖ ఉన్నతాధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకునేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు తావులేకుండా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి అన్ని పార్టీల నేతలను కలుపుకుపోతున్నానని పేర్కొన్నారు. అందులో భాగంగా కేశవ పట్నం నుండి సైదాపూర్, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి ముస్తాబాద్ మండలం బండలింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను, చందుర్తి నుండి మోత్కురావుపేట మధ్య బ్రిడ్జి, రామడుగు మండలంలోని కిష్టంపల్లి బ్రిడ్జి, శంకరపట్నం మండలంలోని అర్కండ్ల కెనాల్ వద్ద హైలెవల్ బ్రిడ్జిసహా అనేక ప్రతిపాదనలను సైతం కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. దశలవారీగా ఆయా ప్రతిపాదనలకు సైతం ఆమోదముద్ర వేయించేందుకు క్రుషి చేస్తున్నట్లు వివరించారు.

# మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక హెల్త్ క్యాంపులు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు
- స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై - అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 16 : మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల చే ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్ రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని అన్నారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనత,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, టెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో చదివే బాలికలకు మాసరిక పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు.టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేయాలని రక్తదానం పై అవగాహన కల్పించాలని అన్నారు. డిపిఓ షరీఫ్ ఉద్దీన్ మున్సిపల్ కమిషనర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## ఆ మాంసం ఎక్కువ తింటే డయాబెటిస్ ముప్పు!




ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. డయాబెటిస్ మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారిలా తయారైంది. ప్రస్తుత మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం అంటే అనేక కారణాలు మనలను డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. అసలు డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ఎటువంటి కారణాలతో డయాబెటిస్ వస్తుంది అంటే. డయాబెటిస్ రావటానికి ఈ ఆహారం కారణం డయాబెటిస్ రావడానికి మనం తీసుకునే ఆహారం కూడా కారణమని అనేక అధ్యయనాలు తెలిపాయి. చాలామంది మాంసాహారాన్ని ఇష్టంగా తింటారు. రెడ్ మీట్ ను, ప్రాసెస్ చేసిన మీట్ ను తరచూ తినేవారు ఉన్నారు. అటువంటివారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు డయాబెటిస్ ఏ ఆహారం తినేవారికి ఎక్కువ వస్తుందని 20 దేశాలలో 31 అధ్యయనాలు చేశారు. రెడ్ మీట్ తినేవారిలో ఎక్కువ డయాబెటిస్ రిస్క్ ఆ అధ్యయనాలలో ప్రతిరోజు ప్రాసెస్ చేసిన రెడ్ మీట్ తినేవాళ్ళల్లో డయాబెటిస్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మొత్తం 19.7 లక్షల మంది పైన డయాబెటిస్ పరీక్షలు నిర్వహించిన వారు ఈ పరిశోధనలో ప్రతిరోజు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన మీట్ తీసుకున్న వారిలో 15% డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేల్చారు. అధ్యయనం తేల్చిందిదే ఇక ప్రతిరోజు 100 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తిన్న వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో 10 శాతం పెరుగుతుందని తేల్చారు. ఇక అలాగే 100 గ్రాముల పౌల్ట్రీ మాంసం తినే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో ఎనిమిది శాతం పెరిగిందని అధ్యయనంలో వెల్లడైంది. డయాబెటిస్ రాకుండా ఉండాలంటే ప్రాసెస్ చేస్తున్న రెడ్ మీట్ ను తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఈ మాంసం తినొద్దు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని 62% పెంచుతుందని అధ్యయనాలలో వెల్లడైనట్టుగా పేర్కొన్నారు. కనుక మాంసం ప్రియులు టైప్ టు డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసాన్ని తినకుండా ఉంటేనే మంచిది.

## చికెన్ సుక్కా..

నాన్ వెజ్ లో అనేక రకాలు ఉంటాయి. చికెన్ తో రకరకాల వంటకాలు తయారుచేస్తుంటారు. అలాంటివాటిల్లో చికెన్ సుక్కా ఒకటి. చికెన్ సుక్కా ఒక్కసారి తిన్నారంటే మళ్లీ మళ్లీ తినాలని నాలుక పీకేస్తుంటది. అంత రుచికరంగా ఉంటుంది. చికెన్ సుక్కాను రెస్టారెంట్లలలో తినాలంటే భారీగా ఖర్చుపెట్టాల్సిందే. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇంట్లోనే చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.



**చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు చికెన్: 1 కిలో (చిన్న ముక్కలుగా కోసినవి) ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 4 (సన్నగా తరిగినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్: 2 టేబుల్ స్పూన్లు కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ ధనియాల పొడి: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి: 1/2 టీస్పూన్ గరం మసాలా: 1/2 టీస్పూన్ కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది) నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా.**

**చికెన్ సుక్కా తయారీ విధానం -మొదటగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి, పక్కన పెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ పోసి వేడి చేయాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. -తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. -ఇప్పుడు అందులో చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. -తర్వాత అందులో కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు వేసి బాగా కలపి మూత పెట్టి 10 నిమిషాలు ఉడికించాలి. -తర్వాత మూత తీసి చికెన్ ముక్కలు మెత్తబడే వరకు ఉడికించాలి. -తర్వాత అందులో కరివేపాకు, కొత్తిమీర వేసి కలపాలి.**

**-ఆయిల్ పైకి తేలే వరకు ఉడికించాలి. అంతే చికెన్ సుక్కా రెడీ. చికెన్ ముక్కలు బాగా వేగితే, సుక్కా మరింత రుచిగా ఉంటుంది. రుచి కోసం, కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. -నాటుకోడితో చేస్తే ఇంకా రుచిగా ఉంటుంది. కాజు, బాదం వంటి డ్రై ఫ్రూట్స్,కొబ్బరి తురుము వేసి కూడా చేయవచ్చు. పెరుగు వేసి కూడా చేయవచ్చు.**

## కోడిగుడ్డు ఎల్లిపాయ కారం



కోడిగుడ్డు ఎల్లిపాయ కారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చాలా ప్రసిద్ధి చెందిన వంటకం. కోడిగుడ్డు ఎల్లిపాయ కారంను అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడే వంటకం. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ వంటకంలో ఉపయోగించే మసాలాలు జీర్ణక్రియను మెరుగుపరచుతుంది. కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోడానికి కవాలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తయారీకి కావలసిన పదార్థాలు కోడిగుడ్లు: 6 ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) వెల్లుల్లి రెబ్బలు: 10-12 ఎండుమిర్చి: 8-10 కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ జీలకర్ర: 1 టీస్పూన్ ఆవాలు: 1/2 టీస్పూన్ నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)

తయారీ విధానం -కోడ్డిగుడ్డ ఎల్లిపాయు కారం తయారుచేయడానికి మొదటగా మొదటగా కోడిగుడ్లను ఉడికించి చల్లారాక పొట్టు తీసి, వాటిని పెద్ద ముక్కలుగా కోయాలి. -వెల్లుల్లి కారం కోసం, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, కారం, జీలకర్ర, ఉప్పు వేసి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి.తర్వాత -స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేడి చేయాలి. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించాలి. కొద్దిసేపటి తర్వాత తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

-తర్వాత అందులో పసుపు వేసి కలపాలి. -రుబ్బిన వెల్లుల్లి కారం వేసి నూనె పైకి తేలే వరకు వేయించాలి. -కోడిగుడ్డు ముక్కలు వేసి, మసాలా బాగా పట్టేలా కలపాలి. -తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి, రెండు నిమిషాలు ఉడికించ కొత్తిమీరతో గార్నిష్ చేస్తే కోడిగుడ్డు ఎల్లిపాయ కారం రెడీ.

## అయిదు నిమిషాల్లో సూపర్ టేస్ట్ ఎగ్ బుర్జీ..

గుడ్డుతో నానా రకాల రెసిపీస్ చేస్తుంటారు. కేవలం బ్యాచిలర్స్ మాత్రమే కాదు, ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులందరూ కలిసి తినే వంటకాల్లో గుడ్డు రెసిపీస్ కూడా ఒకటి. గుడ్డుతో చేసుకుని తినే రెసిపిల్లో ఎగ్ బుర్జీ కూడా ఒకటి. ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. చేసుకోవడం కూడా చాలా సులభం. కేవలం సులభమైన పద్ధతిలో అయిదే అయిదు నిమిషాల్లో దీనిని చేసుకోవచ్చు. కానీ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఎగ్ బుర్జీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.


**ఎగ్ బుర్జీ తయారీకి కావాల్సిన పదార్థాలు**

కోడిగుడ్లు: 2-3 ఉల్లిపాయ: 1 (చిన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 1-2 (సన్నగా తరిగినవి) నూనె: 2 టేబుల్ స్పూన్లు పసుపు: చిటికెడు కారం: రుచికి తగినంత ఉప్పు: రుచికి తగినంత కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)



తయారుచేసే విధానం: ముందుగా ఒక గిన్నెలో గుడ్లను పగలగొట్టి, అందులో ఉప్పు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. నూనె వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత కలిపి పెట్టుకున్న గుడ్డు మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. గుడ్డు బాగా ఉడికి, పొడిపొడిగా అయ్యేవరకు కలుపుతూ వేయించాలి. చివరగా కొత్తిమీర వేసి కలపాలి. అంతే వేడి వేడి ఎగ్ బుర్జీ రెడీ.

## ఇలాంటి అన్నం తింటే అసలు అన్నం మర్చిపోతారు



ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందికి వంట చేసుకునే సమయం కూడా ఉండడం లేదు. అలాగే చాలా మంది బ్యాచ్‌లర్స్‌కు కూడా వంట చేసుకోవడం రాకపోవడం వలన, ఎక్కువగా బయటి ఫుడ్స్‌కు అలవాటు పడిపోతున్నారు. అయితే ఈ స్టోరీలో కేవలం అయిదు నిమిషాల్లో ఇంట్లో ఎలాంటి కూరగాయలు లేకపోయినా.. సులభంగా కారం అన్నం చేసుకోవచ్చు. ఈ కారం అన్నం ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**కారం అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు**

ఉడికించిన అన్నం: 2 కప్పులు ఉల్లిపాయ: 1 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 2 (సన్నగా తరిగినవి) కారం: 1-2 టీస్పూన్లు (రుచికి తగినంత) పసుపు: అర టీస్పూన్ ఆవాలు: 1 టీస్పూన్ జీలకర్ర: అర టీస్పూన్ శనగపప్పు: 1 టీస్పూన్ మినపప్పు: 1 టీస్పూన్ కరివేపాకు: 2 రెబ్బలు నూనె: 2 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి తగినంత

**తయారుచేయు విధానం:** ముందుగా స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. అందులో ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి ఉల్లిపాయలు బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి. అనంతరం పసుపు, కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. ఇప్పుడు అందులో ఉడికించిన అన్నం వేసి బాగా కలపాలి. 2-3 నిమిషాలు వేడి చేసి దించేయాలి. అంతే, కారం అన్నం రెడీ.

# సినిమా న్యూస్



# రష్మిక ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్..?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫాం గురించి ఎంత చెప్పినా తక్కువే. సౌత్ లో ఆమెకు తిరుగులేదు.. బాలీవుడ్ లో కూడా వరుస ప్రాజెక్ట్ లతో దూసుకెళ్తుంది. హిందీలో ఒకటి అర ఫ్లాపులు పడుతున్నా దాన్ని లెక్క చేయకుండా ఆఫర్లు ఇస్తున్నారు. లేటెస్ట్ గా షాహిద్ కపూర్ తో ఒక సినిమా ఫైనల్ అయినట్టు తెలుస్తుంది. కాక్ టైల్ 2 లో రష్మిక ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఆల్రెడీ ఆయుష్మాన్ ఖురానా సినిమాలో అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక రష్మిక మందన్న ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరినట్టు టాక్. కోలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీ కాంచన నాలుగో మూవీగా కాంచన 4 వస్తుంది. ఈ సినిమాను లారెన్స్ డైరెక్ట్ చేస్తూ నటిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే నటిస్తుందని టాక్. ఆమెతో పాటు రష్మిక మందన్న కూడా ఉంటుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో రష్మిక మందన్న ఉంటుందట. సో సినిమాలో రష్మిక ఘోస్ట్ గా కనిపిస్తుందని టాక్. ఇప్పటికే రష్మిక మందన్న డిఫరెంట్ రోల్స్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తుంది. ఇప్పుడు అమ్మడు కాంచన 4 లో కొత్త రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతుందట. ఐతే మేకర్స్ నుంచి అఫీషియల్ కన్ ఫర్మేషన్ లేకుండానే కాంచన 4 లో రష్మిక ఉంటుందని సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. రష్మిక మందన్న నిజంగానే కాంచన 4 లో ఉందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. ఏది ఏమైనా మిగతా హీరోయిన్స్ ఏమో ఛాన్స్ లు లేక ఖాళీగా ఉంటే రష్మిక మాత్రం ఒక దానికి మించి మరొకటి అనిపించేలా అవకాశాలతో అదరగొట్టేస్తుంది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సక్సెస్ అన్నట్టేలా క్రేజ్ తెచ్చుకుంది. అందుకే ఆమె వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు. ఇక తెలుగులో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా పూర్తి చేసింది. నెక్ట్స్ విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యన్ కాంబో మూవీలో అమ్మడు నటిస్తుంది. ఈ సినిమా పీరియాడికల్ స్టోరీతో వస్తుంది. తప్పకుండా విజయ్, రష్మిక కాంబోకి ఉన్న హిట్ సెంటిమెంట్ ని ఇది రిపీట్ చేస్తుందని అంటున్నారు. విజయ్, రష్మిక కూడా ఈ సినిమా కోసం తమ ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నారట. ఇద్దరి మధ్య ఆల్రెడీ మంచి కెమిస్ట్రీ ఉంటుంది కాబట్టి సినిమా నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని చెప్పుకుంటున్నారు. సో ఇటు సౌత్ లో స్టార్ ఛాన్స్ లతో పాటు బాలీవుడ్ లో మంచి ఫాం కొనసాగిస్తూ రష్మిక ఫుల్ స్వింగ్ లో ఉంది.

# పెళ్లి ప్లానింగ్స్ పై జాన్వీ ఏమంటున్నారంటే?



రీసెంట్ గా పరమ్ సుందరితో ప్రేక్షకుల్ని పలకరించిన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో ఖాళీ లేకుండా ఉన్నారు. పరమ్ సుందరి తర్వాత జాన్వీ ఇప్పుడు తన తర్వాతి సినిమా సన్నీ సంస్కారీ కి తులసి కుమారి ప్రమోషన్స్ లో చాలా బిజీగా ఉన్నారు. జాన్వీ గురించి ఏ వార్త వచ్చినా దాన్ని క్షణాల్లో వైరల్ చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్. తాజాగా సన్నీ సంస్కారీ కి తులసి కుమారి ట్రైలర్ లాంచ్ జరగ్గా ఆ ఈవెంట్ కు వరుణ్ ధావన్, సన్యా మల్హోత్రా, మనీష్ పాల్ తో కలిసి జాన్వీ కపూర్ కూడా హాజరయ్యారు. ఈవెంట్ లో భాగంగా జాన్వీని పెళ్లి, దాని ప్లానింగ్ గురించి అడగ్గా, ప్రస్తుతం తన ప్లానింగ్ మొత్తం సినిమాల గురించేనని, పెళ్లి కోసం ప్లానింగ్స్ చేయడానికి ఇంకా చాలా టైముందని చెప్పారు. అయితే జాన్వీ కపూర్ శిఖర్ పహారియాతో చాలా కాలంగా రిలేషన్ లో ఉందనే విషయం తెలిసిందే. వారిద్దరూ కలిసి చాలా ఈవెంట్స్ లో కలిసి కనిపించడంతో పాటూ అతని పేరుతో ఉన్న నెక్లెస్ ను కూడా జాన్వీ తన మెడలో ధరించారు. కానీ ఇప్పటివరకు తమ రిలేషన్‌షిప్ ను మాత్రం జాన్వీ ఎప్పుడూ బయటపెట్టింది లేదు. ఎలాగూ రిలేషన్ లో ఉంది కాబట్టి త్వరలోనే పెళ్లి చేసుకుంటుందేమో అని అనుకున్న అందరికీ జాన్వీ తన ఆన్సర్ తో చెక్ పెట్టేశారు. జాన్వీ మాటల్ని బట్టి ఇప్పట్లో ఆమె పెళ్లి గురించి ఆలోచన కూడా చేసేట్టు కనిపించడం లేదు.

పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న జాన్వీ తెలుగులో కూడా వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన పెద్ది సినిమా చేస్తున్న జాన్వీ, అట్లీ డైరెక్షన్ లో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో కూడా నటించనున్నారు. ఈ రెండింటితో పాటూ ఎన్టీఆర్ తో దేవర2 కూడా లైనప్ లో ఉంది.

# ఓజీ, కాంతార వెయిటింగ్.. వాళ్లు ఏం చేస్తారో?





పాన్ ఇండియా రేంజ్ లో ఎన్నో బడా సినిమాలు రూపొందుతున్నాయి. శరవేగంగా షూటింగ్ లను కూడా జరుపుకుంటున్నాయి. ఇప్పటికే అనేక చిత్రాలు రిలీజ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నాయి. మరికొన్ని రోజుల్లో పలు సినిమాలు ప్రేక్షకుల ముందు రానున్నాయి. అందులో ఓజీ, కాంతార చాప్టర్-1 సినిమాలు ఉన్నాయి. ఆ రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని.. రిలీజ్ కు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కంప్లీట్ చేస్తున్నారు మేకర్స్. అదే సమయంలో పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఓజీ మూవీ.. రిలీజ్ కు ముందే ఓవర్సీస్ లో రికార్డులు క్రియేట్ చేస్తోంది. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఓజీ, కాంతార ప్రీక్వెల్ భారీ స్థాయిలో రిలీజ్ కానుండగా.. ఇప్పుడు మేకర్స్ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల కోసం ఆయా సినిమాల మేకర్స్ వెయిట్ చేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ రాష్ట్ర ప్రభుత్వం టికెట్ల పెంపుదల, ప్రత్యేక ప్రీమియర్ షోలు ఉండవని కొన్ని రోజుల క్రితం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అన్ని చిత్రాలకు ధరల పెంపుదల, ప్రత్యేక షోలు మంజూరు చేస్తోంది. ఇప్పుడు దసరా సెలవుల సీజన్ లో విడుదలయ్యే ఓజీ, కాంతార ఛాప్టర్-1కు కోసం అవసరమైన టికెట్ రేట్ పెంపుతో ప్రత్యేక షోలకు ఏపీ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తుంది. కానీ తెలంగాణ సర్కార్ నిర్ణయంపై అస్పష్టంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం తమ చిత్రానికి మద్దతు ఇస్తుందని ఓజీ మేకర్స్ మాత్రం నమ్మకంగా ఉన్నారు. ఇటీవల టికెట్ రేట్లపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న వేళ.. కాంతార చాప్టర్ 1 మేకర్స్ ఆ రాష్ట్రంలో టికెట్ల పెంపు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏదేమైనా తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే మిరాయ్, కిష్కింధపురి చిత్రాలు ఎటువంటి టికెట్ల పెంపు లేకుండా చాలా బాగా రాణిస్తున్నాయి.

# గురూజీ దృష్టిలో ఫ్లోరా పడుతుందా..?



బిగ్ బాస్ సీజన్ 9 లో సెలబ్రిటీ కేటగిరి కింద వచ్చింది ఫ్లోరా షైనీ అదే ఒకప్పుడు ఆశా షైనీగా అలరించింది ఈ అమ్మడు. తెలుగులో నువ్వు నాకు నచ్చావ్, నరసింహ నాయుడు సినిమాల్లో నటించి అలరించిన ఈ అమ్మడు కొన్ని సినిమాలు చేసింది కానీ అంత పాపులర్ అవ్వలేకపోయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు చేసినా లాభం లేదు. మధ్యలో కొన్నాళ్లు అడల్ట్ సినిమాలు చేసి కెరీర్ సాగించింది. ఇక ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ ఇలా బిగ్ బాస్ సీజన్ 9 లో సర్ ప్రైజ్ చేసింది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీని చూసిన ఆడియన్స్ షాక్ అయ్యారు. అప్పుడు ఎంతో అందంగా అనిపించిన ఈ అమ్మడు ఇలా అయిపోయింది ఏంటని అనుకుంటున్నారు. ఐతే ఒకప్పటి హీరోయిన్స్ మీద త్రివిక్రం శ్రీనివాస్ గురి ఎప్పుడు ఉంటుంది. వాళ్లను తన సినిమాలతో రీ ఎంట్రీ ఇప్పిస్తాడు. సరైన పాత్రల్లో వారిని తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేస్తాడు. అలా గురూజీ దృష్టిలో ఫ్లోరా షైనీ కూడా పడుతుందా లేదా అని చర్చిస్తున్నారు. ఎందుకంటే అమ్మడు చేసిన నువ్వు నాకు నచ్చావ్ సినిమాకు రైటర్ గా పనిచేశాడు త్రివిక్రం. సో కచ్చితంగా ఆమె గురించి త్రివిక్రం కి తెలియకుండా ఉండదు. అందుకే ఏదైనా సినిమాలో ఫ్లోరా షైనీకి మంచి రోల్ ఇస్తే మాత్రం తప్పకుండా ఆమె అలరిస్తుందని అనిపిస్తుంది. ఇక బిగ్ బాస్ హౌస్ లో ఫ్లోరా షైనీ సంజా గర్లానిల మధ్య గొడవ తెలిసిందే. ఫ్లోరాని ఫ్రీ బర్డ్ అన్న కారణంగా వీకెండ్ లో నాగార్జున ముందు పంచాయితీ పెట్టించింది. హౌస్ లో ఉన్నన్నాళ్లు సంజనా వర్సెస్ ఫ్లోరా మధ్య ఈ డిస్టబెన్స్ కొనసాగేలా ఉంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ ఇంకాస్త మెరుగు పడాల్సి ఉందని లేకపోతే రాబోయే వారాల్లో ఆమె ఎలిమేషన్ తప్పదని అంటున్నారు. ఇక త్రివిక్రం సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం వెంకటేష్ తో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా నెక్ట్స్ సమ్మర్ రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నారు. ఇక ఆ నెక్ట్స్ ఎన్ టీ ఆర్ తో ఒక మైథలాజికల్ మూవీ చేస్తున్నాడు త్రివిక్రం. ఆ సినిమాపై అంచనాలు నెక్ట్స్ లెవెల్ లో ఉన్నాయి. త్రివిక్రం శ్రీనివాస్ సినిమాల విషయంలో ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. వెంకీ మామతో ఇన్నేళ్ల తర్వాత సినిమా పడతం సూపర్ అనిపిస్తుండగా తారక్ సినిమా పాన్ ఇండియా సెన్సేషన్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com